క్లుప్తంగా

పోస్టల్ అధికారుల నిర్లక్ష్యం..

ఉద్యోగం కోల్పోయిన యువకుడు



కేసముద్రం: పోస్టల్ అధికారుల నిర్లక్ష్యంతో ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయానని మండలంలోని క్యాంపు తండాజీపీ శివారు సపావట్ తండాకు చెందిన జాటోత్ సంతోష్ అనే యువకుడు ఆరోపించాడు. మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద యువకుడు మాట్లాడాడు. ఏపీ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్, అటెండర్, స్టెనోగ్రాఫర్ పోస్టులకు తాను దరఖాస్తు చేసుకున్నానన్నారు. మెరిట్ ప్రకారం ఈనెల 16న ఇంటర్వ్యూకు హాజరు కావాలని రిజిస్టర్ పోస్టు ద్వారా కర్నూలు జిల్లా కోర్టు కాల్‌లేటర్ పంపినట్లు తెలిపారు. అయితే ఆ లేఖను పోస్టల్ సిబ్బంది ఆలస్యంగా మంగళవారం మధ్యాహ్నం తనకు అందించనట్లు చెప్పాడు. తనకు ఇంటర్వ్యూ కాల్‌లేటర్ ఆలస్యంగా అందించిన వారిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలంటూ వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



మహబూబాబాద్ రూరల్: వైకుంఠవాసుడైన లక్ష్మీనృసింహస్వామి వారి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఉమాచంద్రమౌళీశ్వర స్వామివారి దేవాలయంలో మంగళవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు యుగంధర్ శర్మ ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు.

గరుడవాహన సేవ



గూడూరు: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి గరుడ వాహన సేవ ఆలయ పూజారి వేణుగోపాలాచార్యులు నిర్వాహకులు గరుడవాహన సేవను హారతి ఇచ్చి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, కాల్వాని వేణుమాధవరెడ్డి, మేరుగు నరేష్‌గౌడ్, పుల్లూరు భాస్కర్‌గౌడ్, చిక్కుల నరేష్, బాష బోయిన ఐలయ్య, భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మ వేడుకలు

తొర్రూరు రూరల్: మండలంలోని నాంచారీమడూరులో గ్రామస్తులంతా కలసి దుర్గమ్మ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా గ్రామంలోని అన్నికులాలకు చెందిన ప్రజలంతా నైవేద్యంతో కూడిన బోనాలను డప్పుచప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఎంతో వైభవంగా దుర్గమ్మ తల్లి దేవాలయానికి తీసుకెళ్లి బోనాలను సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి వేర్వేరుగా వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులను చెల్లించారు.

మత్స్యకారులను ఆదుకోవాలి



తొర్రూరు రూరల్: రాష్ట్రంలోని మత్స్య కార్మికులను ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొత్తూరు రమేష్, చిల్లా సహదేవ్ కోరారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపిని కలిసి సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మహబూబాబాద్: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న కోరారు. జీవవైవిధ్య కమిటీ సభ్యుడు, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ఆధ్వర్యంలో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న చేతుల మీదుగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, కిరణ్, ప్రవీణ్, కళావతి, ప్రణీత్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. ఐటీ రంగ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బాటలు వేశారన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌గాంధీ కుటుంబం దేశాభివృద్ధికి చేసిన సేవలు, దేశంకోసం వారు ప్రాణాలు అర్పించిన తీరును గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: డీసీసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



గార్ల: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, నాయకులు



గూడూరు: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



డోర్నకల్‌లో..



పెద్దవంగరలో..



నెల్లికుదురు: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



మహబూబాబాద్ రూరల్: రాహుల్ నగర్ కాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు



చిన్నగూడూరు: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కురవి: సీరోలు మండల కేంద్రంలో..



తొర్రూరులో..



కేసముద్రంలో..



కురవి: నివాళులర్పిస్తున్న రంగన్నగౌడ్



దంతాలపల్లిలో..

24న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ అర్బన్: పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శోభారాణి మంగళవారం తెలిపారు. ఈనెల 24 ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని, నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించేది లేదన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్‌కు హాజరుకావాలన్నారు. జిల్లాలో పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తక్షశిల హైస్కూల్, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల, శ్రీచైతన్య టెక్నోస్కూల్, ప్రభుత్వ బాలుర పాఠశాల మొత్తం 6పరీక్ష కేంద్రాల్లో 1,609 మంది విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాయనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావద్దన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నెల్లికుదురు: ప్రభుత్వ బడులు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో మౌలికవసతుల పనులు పూర్తి కావాలని డిప్యూటీ సీఈఓ నర్మద అన్నారు. మండలంలోని వావిలాల, బంజర, పార్వతమ్మగూడెం, నెల్లికుదురు గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శపాఠశాల పనులను మంగళవారం ఎంపీడీఓ కె.బాలరాజు, ఏఈ రాజుతో కలసి పరిశీలించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులు నాణ్యతా లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

రేషన్‌డీలర్ మృతి

నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి గ్రామ రేషన్ డీలర్ సంద సీతయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం తహసీల్దార్ కె.రాజు, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బానోతు రాజేశ్వర్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



కురవి: సమావేశంలో మాట్లాడుతున్న జగన్

కురవి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని బీజేపీ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ కొండాపూర్ జగన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయం కోసం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులు బీజేపీని ఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య, నాయకులు వెంకన్న, వెంకట్‌రెడ్డి, కృష్ణ, భద్రసేనాగౌడ్, శంకర్ రావు, రామకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

డోర్నకల్: ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ్ జగన్, మండల అధ్యక్షుడు గణేష్‌నాయక్, దేవానాయక్, లక్ష్మీనారాయణ, రెహమాన్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

గార్ల: ప్రేమేందర్‌రెడ్డి ని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుక అవుతాడని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్.విమల్‌కుమార్ జైన్ అన్నారు. గార్లలో పట్టభద్రుల ఇళ్లలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో దేవా, రాము, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్, నాయకులు శ్రవణ్, కోటేశ్వర్, ఝాన్సీ, సోమన్న, ముఖేష్, భాస్కర్, శ్యామ్, విజేందర్ పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

నెహ్రూసెంటర్: రాజ్యాంగం కల్పించిన హక్కులైన ఏజెన్సీ ప్రాంత ఎస్సీ, ఎస్టీ కులాల రిజర్వేషన్లు తొలగిస్తే తీరని అన్యాయం జరుగుతుందని షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మనగర్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ ఎస్టీ, ఎస్సీ కులాల తరతరాల సాగుభూములకు ఆంక్షలు లేకుండా హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట జేఏసీ కన్వీనర్‌గా తీగల ప్రేంసాగర్, కోకన్వీనర్‌గా పిల్లి సుధాకర్, సభ్యులుగా పస్తం సైదులు, గట్టయ్య, రవీందర్, సమ్మయ్య ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏనుగంటి కృపాకర్, వెంకటేశ్వర్లు, రాములు, యాకుబ్, ప్రవీణ్, శ్రీను, తిరుపతమ్మ పాల్గొన్నారు.

'ఫారెస్ట్ అధికారుల బెదిరింపులు'



మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

కేసముద్రం: కేసముద్రం, మహబూబాబాద్, గూడూరు అడవి సరిహద్దు గ్రామాల్లో దుక్కులు దున్నుకుంటున్న రైతులను ఫారెస్టు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టా భూములున్న రైతులు వారి భూములను దున్నకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు పాల్పడడం ఆపాలన్నారు. కార్యక్రమంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కందాల రంగయ్య, జంపాల రాంప్రసాద్, రవి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

'అక్రమాలకు పాల్పడేది బీఆర్ఎస్ నాయకులే'

నెల్లికుదురు: అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పోలీసుల పేరు చెప్పి ఇసుకదందాలకు పాల్పడేది బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ మండిపడ్డారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజి నాయక్, కాంగ్రెస్ నాయకులు గోగుల అశోక్, బండారి మల్లయ్య, మల్లేశం, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు



తొర్రూరు: రైతులకు జీలుగ బస్తాలను అందిస్తున్న ఏఓ

మరిపెడ/మరిపెడ రూరల్/దంతాలపల్లి/తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వీరసింగ్ అన్నారు. మంగళవారం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ద్వారా పలువురు రైతులకు విత్తనాలు సపంపిణీ చేశారు. జీలుగ విత్తనాలు 30 కేజీల బ్యాగ్ ధర రూ.1,116, జనుము విత్తనాలు 40కిలోల బ్యాగ్ ధర రూ.1,448. అవసరమగు రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని ఆగ్రోస్ సేవ కేంద్రానికి రావాలని సూచించారు.

గూడూరు: ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్ కోరారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు గాజులగట్టులో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు ఉన్నాయన్నారు. విత్తన బస్తా సబ్సిడీపై రూ.1,116లకు లభిస్తుందన్నారు.

సంక్షిప్త సమాచారం

మట్టిని తరలిస్తే చర్యలు

నెల్లికుదురు: రైతులు పంటల జనం కోసం ఉపయోగించాల్సిన చెరువు మట్టిని వ్యాపారం కోసం ఇటుక బట్టీలకు తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కె.రాజు అన్నారు. మండలంలోని మేచరాజుపల్లి గ్రామ శివారులో ఇటుకల బట్టి యజమాని అక్రమంగా నిల్వ చేసిన రేగడి మట్టి నిల్వలను రెవెన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటుక బట్టీల వద్ద నిబంధనలకు విరుద్ధంగా చెరువు రేగడి మట్టి నిల్వలు ఉన్నట్లు గుర్తించామని, ఈ నివేదికను మైనింగ్‌తోపాటు సంబంధిత అధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

విజయవంతం చేయాలి

కురవి: తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్ ప్రథమ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు చందా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడారు. జూన్ 6వ తేదీన నర్సింహులపేట మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో యూనియన్ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

కురవి: బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సీరోలు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ రవినాయక్, బజ్జూరి పిచ్చిరెడ్డి, పెద్ది వెంకన్న, తేజావత్ భోజ్యానాయక్, అనిల్‌రెడ్డి, తగరం వెంకన్న జలగం వెంకన్న పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి మంగళవారం రాత్రి తెలిపారు. ఘటన స్థలంలో వారి వద్ద నుంచి రూ.800, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

ఎస్ఎంఎంఎస్‌కు ఎంపిక





కేసముద్రం: ఎస్ఎంఎంఎస్ ఫలితాల్లో కేసముద్రంస్టేషన్ హైస్కూల్‌కి చెందిన జుజ్జురి ఝాన్సీ, మహమ్మద్ నఫియా అనే 8వ తరగతి విద్యార్థినులు ఎంపిక అయినట్లు హెచ్ఎం రాజు తెలిపారు. వీరికి ఏడాదికి రూ.12వేల చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహరెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాస్, సదయ్య, సురేష్, చందర్, లక్ష్మీకుమారి, భద్రాసింగ్, సత్యనారాయణ, జూబెర్ అలీ పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ వేదిక

మహబూబాబాద్ రూరల్: ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ఇన్ హౌస్ వేదిక మహబూబాబాద్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు మండలంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు సేకరించిన వివరాల నివేదికను ఇన్ హౌస్ వేదిక సందర్భంగా అడిషనల్ డీఆర్డీఓ శాంతకుమారి, సంబంధిత అధికారుల ఎదుట చదివి వినిపించారు.

టీటీఏ మహాసభలకు ఆహ్వానం



మరిపెడ రూరల్: ఈ నెల 24న అమెరికాలో వాషింగ్‌టన్‌లో నిర్వహించే తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) మహాసభలకు మండలంలోని చిల్లంచర్ల గ్రామానికి చెందిన కార్గిల్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు గాదె రాంబాబుకు ఆహ్వానం అందింది.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్ 3, 5, 8వ తరగతుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన ఎస్టీ విద్యార్థుల నుంచి నేటి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి ఎర్రయ్య మంగళవారం తెలిపారు. జిల్లాల్లో మొత్తం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 169 సీట్లు ఉన్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా గిరిజన ఉపంచాలకుల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మహబూబాబాద్: పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో మంగళవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న సుందర్ అనే పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి తులం బంగారం, రూ.46వేల నగదు ఎత్తుకెళ్లారు. రెండు రోజుల క్రితం భార్య, పిల్లలతో ఓ శుభకార్యానికి హైదరాబాద్ వెళ్లాడు. మంగళవారం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. బంగారం, నగదు ఎత్తుకెళ్లారని సుందర్ తెలిపాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తొర్రూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని పత్తేపురం గ్రామ స్టేజీ సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం బంజర గ్రామ పంచాయతీ పరిధి పత్నితండాకు చెందిన బానోత్ భరత్(19), గుగులోతు రఘు(25) ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామానికి ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై వెళ్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహన ఢీకొట్టడంతో భరత్ స్పాట్‌లోనే మృతి చెందగా, తన బావ రఘుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రఘును తొర్రూరులోని ఓ ఆస్పత్రికి తరలించారు. భరత్ మరణవార్త తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు ఘటన స్థలికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాగా కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

44 పాఠశాలలకు యూనిఫాం క్లాత్ పంపిణీ

నెల్లికుదురు: మండలంలోని 44 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాం క్లాత్ అందించినట్లు డీఆర్‌డీఏ పీడీ జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం డీపీఎం నళిని, ఎంఈఓ రాములుతో కలిసి ఆయా పాఠశాలల హెచ్ఎంలకు క్లాత్‌ను అందించారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన డిజైన్లతో నాణ్యతా లోపం లేకుండా నెలాఖరుకల్లా యూనిఫాంలు కుట్టి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వరదయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సీఆర్‌పీలు వీరస్వామి, రవి, కవిత, భాస్కరరావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలు సీజ్

డోర్నకల్: డోర్నకల్ పట్టణ పరిధి మసీద్ కాంప్లెక్స్‌లోని పది దుకాణాలను మంగళవారం మున్సిపాలిటీ సిబ్బంది సీజ్ చేశారు. దుకాణ దారులు ఏడేళ్లగా పన్ను చెల్లించకపోవడంతో పలుమార్లు నోటీసులు జారీ చేసినా.. వారి నుంచి స్పందన లేకపోవడంతో సీజ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2017 నుంచి ఇప్పటి వరకు దుకాణాలకు సంబంధించిన పన్ను చెల్లించలేదని, రూ.60,143 మేర పన్ను బకాయిలు పేరుకు పోవడంతో దుకాణాలను సీజ్ చేయించినట్లు తెలిపారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



చిన్నగూడూరు: తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల నాయకులు రాజేందర్ రెడ్డి, కిరణ్, వెంకన్న, మోహన్, శ్రీను, అనిల్ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కాంగ్రెస్ మండల యువజన నాయకుడు జర్పుల విజయ్‌నాయక్ అన్నారు. మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, జితేందర్, రమేష్, సతీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.